

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 03 డిసెంబర్ 2023 పేజీలు : 04


# ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీలు అంథోనప్ప, ప్రసాదరెడ్డి, మృతి చెందిన విద్యార్థిని సుధ

**అనంతపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి**

ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్టు దిశ డీఎస్పీ అంథోనప్ప, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డిలు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతపురం నగరంలోని నలంద ఇంటర్ కళాశాలలో బొమ్మనహాళ్ మండలం కలుగొళ్ల గ్రామానికి చెందిన సుధ(17) సిఇసి రెండో సంవత్సరం చదువుతోంది. నవంబరు 29వ తేదీన గౌరమ్మ పండుగ నిమిత్తం తన సొంత గ్రామానికి వళ్లింది. పండుగ ముగించుకుని ఈ నెల 1వ తేదీన మధ్యాహ్నం తాను ఉంటున్న లేడిస్ హాస్టల్‌కు వచ్చింది. ఈ విషయాన్ని తన తండ్రికి కూడా తెలిపింది. మళ్లి కాలేజీకి వెళ్లి సాయంత్రం అందరితో కలిసి హాస్టల్‌కు వచ్చింది. అనంతరం తన రూం నెంబరు 7లో తన స్నేహితులతో మాట్లాడింది. అనంతరం బయటకు వచ్చి సదరు గది తలుపులు బయటి నుంచి గడియ పెట్టింది. మెల్లగా కారిడార్ వైపు వాష్‌బేసిన్ వైపు వద్ద లాక్ చేసి ఉన్న గ్రిల్ డోర్‌పైకి కారిడార్ వైపుకు కిందకుదిగి అక్కడి నుంచి నాలుగో అంతస్తు నుంచి సాయంత్రం సుమారు 6.44 గంటగలకు పైనుంచి కిందకు దూకింది. పాటిల్ సుధా పైనుంచి కిందకు దూకినప'డు కుడికాలు తొడ ఎముక విరిగింది. దాని వల్ల కుడివైపు బ్రేముకలు విరిగాయి. విరిగిపోయిన బ్రేముకల కొసలు కుడివైపు ఉన్న ఊపిరితిత్తులలోకి చొచ్చుకుపోయి ఇతర శరీర భాగాలలో రక్తం వ్యాపించి గడ్డ కట్టడం వల్ల అక్కడికక్కడే చనిపోయింది. విద్యార్థిని సుధ చనిపోవడానికి గల కారణాలను అన్ని కోణాల్లో పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. విద్యార్థిని మృతి పట్ల ఎస్పీ సీరియస్‌గా పరిగణించారన్నారు. దిశ డీఎస్పీతో విచారణ చేయిస్తున్నామని అన్నారు. కళాశాల యజమాన్యం నిర్లక్ష్యం ఉంటే జెజె యాక్టు చట్టం కింద చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# బస్సుయాత్రను విజయవంతం చేయండి

## - రాష్ట్ర గనులు, భూగర్భశాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

వైసిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్, గనులు, భూగర్భశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 9వతేదీన అనంతపురం జిల్లా గుంతకల్లులో నిర్వహించే బస్సుయాత్ర నేపథ్యంలో ఆయన శనివారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జరిగిన మేలు వివరించడమే యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. గుంతకల్లులో 6 కిలోమీటర్ల బస్సుయాత్ర వుంటుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని కార్య క్రమాలు వైసిపి చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. అంతకు మునుపు పట్టణంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి పెద్దిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య, వైసిపి జిల్లా అధ్య క్షులు పైలా నరసింహయ్య, జెడ్‌ఎం చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్‌చైర్మన్లు నైరుతిరెడ్డి, మైమూన్, కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథరెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజినేయులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదులో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

**- విశ్వేశ్వర్‌రెడ్డిపై తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి**

**- ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



మాట్లాడుతున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ఓటర్ లిస్టులో అవకతవకల గురించి నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని, దొంగ ఓ ట్లను తొలగించాలని టిడిపి నేత, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉన్నతాధికారులను కోరారు. ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా పరిశీలించి సమగ్రంగా విచారణ చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశశ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఫిజికల్‌గా ఫారం-7 దర ఖాస్తులు బల్క్‌గా ఇస్తే తీసుకోకూడదని స్పష్టం చేసిందన్నారు. ఈ విషయం గురించి అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చిందన్నారు. ఈ విషయం గురించి ఇప్పటికే ఎన్నికల సంఘం మెమో ఇచ్చిందన్నారు. దాదాపుగా రెండు నెలలుగా ఈ విషయం గురించి నేను పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వైకాపా నేత విశ్వేశ్వరరెడ్డి ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఓటర్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వేశ్వర్‌రెడ్డి బతుకంతా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడమే అని ఆరోపించారు. నేను ఎవరిని బ్లాక్ మెయిన్ చేయనని వైట్‌గానే మెయిన్ పెడతానని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ లిస్ట్ అవకతవకలపై విశ్వేశ్వర్‌రెడ్డి పరిటాల సునీత ఇద్దరూ కలెక్టర్‌కి లెటర్ రాస్తే కేవలం విశ్వేశ్వర్‌రెడ్డి దానిపైనే విచారించి సునితమ్మ ఇచ్చిన ఫిర్యాదుపైన ఎందుకు స్పందించలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఉరవకొండ నియోజక వర్గంలో ఓటర్ లిస్టులో అవకతవకలు జరుగుతుంటే అబ్జర్వర్లు ఎక్కడ ఉన్నారని ఎమ్మెల్యే నిల దీశారు. పయ్యావుల కేశవ బంధు వుల ఓట్లు అన్ని ఉరవకొండ నియో జకవర్గంలో ఉన్నాయని విశ్వేశ్వర్ రెడ్డి చెప్పడాన్ని తీవ్రంగా ఖండిం చారు. ఉరవకొండ నియోజక వర్గంలో విశ్వేశ్వర్‌రెడ్డి బంధువుల ఓట్లతోపాటు కొత్త ఓటర్ల నమో దులో బోగస్ ఓట్లు చేర్పించాలని వాటిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా నేతలు అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. గతంలో జరిగిన తప్పులకు అధి కారులు సిబ్బందిపై చర్యలు తీసు కోవాలని కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తా మని తెలి పారు. వైసీపీ నాయకులు విశ్వేశ్వం^రెడ్డిపై తగిన చర్యలు తీసు కోవా ల్సిందిగా అధికారులను కోరుతామన్నారు.

# వైఎస్ జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడులో అమలుచేశా..

❖ 4వ తేదిన రాప్తాడులో జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి

❖ తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి లబ్ది జరగకూడదనే ఎజెండా పెట్టుకున్న పరిటాల సునీత

❖ జగన్‌ను గెలిపించుకున్నామంటే బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ❖ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని పేదలకు 2,500 కోట్ల రూపాయల లబ్ది జరిగింది. ఇందులో బిసి, ఎస్‌సి, ఎస్టీ, మైనార్టీ ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా ఆయా వర్గాలను ప్రభుత్వం అక్కున చేర్చుకుంది. రాజకీయంగా కూడా ఆయా వర్గాలకు అగ్రతాంబూలం ఇచ్చింది. బడుగులు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 4న రాప్తాడుకు చేరుతోంది. ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట చేస్తునానరు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. ఆయా వర్గాలను అప్రమత్తం చేయడానికే ఈ బస్సు యాత్ర చేపడుతున్నారు. 4వ తేది మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి. వైఎస్ జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడు నియోజకవర్గంలో మండల స్థాయి పదవులు 80 శాతం ఆయా వర్గాలకు కేటాయించామన్నారు. ఎంపిటిసి, సర్పంచులు, వార్డు మెంబర్లు 70 శాతానికి పైగా కేటాయించారు. తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి లబ్ది జరగకూడదనే ఎజెండా పెట్టుకున్న పరిటాల సునీత. రాప్తాడు నియోజకవర్గంలో తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి జగన్ ప్రభుత్వంలో లబ్ది జరగకూడదనే ఎజెండాను పరిటాల సునీత పెట్టుకున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ( గామాల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చి అడ్డుకున్నారన్నారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోని పరిటాల సునీత నాలుగేళ్ల విరామం తర్వాత తీరా ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో తిరుగుతూ కల్లిబొల్లి మాటలు చెబుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 50 వేల ఓట్ల తొలగింపునకు పరిటాల సునీత కుట్ర పన్నింది. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు కూడా చేశామన్నారు. అలాగే తమకు అనుకూలమైన బిఎల్‌ఓల ద్వారా 15, 16, 17 ఏళ్ల పిల్లలను ఓటర్లుగా ఎక్కిస్తున్నారు. గతంలో ఆమె మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ జరిగిందో దాన్నే ఈ రోజు తప్పుపడుతోంది. 18 ఏళ్లు నిండిన వారే ఆ రోజు ఎన్‌రోల్ చేసుకుంటే వాటిని దొంగ ఓట్లుగా చెబుతోంది. మంత్రిగా ఉన్న సమయంలో దొంగ ఓట్లు ఎక్కిస్తే ఆమె నిద్రపోతోందా..? ఆ మహాతల్లి ఓడిపోయిన నాలుగేళ్ల తర్వాత మేలుకుంది. వారుఓట్లు తొలగించాలంటూ ఇచ్చిన జాబితాలో 90 శాతం మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులు, తాము వైఎస్ జగన్ వెంటనే నడుస్తామని బాహాటంగా చెబుతున్నారే వారి పేర్లే తొలగింపు జాబితాలో చేర్చారు. పరిటాల సునీత జీవితకాలమూ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే. దొంగ ఓట్ల విషయంలో ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి జగన్ ప్రభుత్వంలో లబ్ది జరగకూడదనే ఎజెండాను పరిటాల సునీత పెట్టుకున్నారన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లి స్టేలు తెఇచ్చ అడ్డుకున్నారని విమర్శించారు. పరిటాల సునీత జీవితకాలమూ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే. దొంగ ఓట్ల విషయంలో ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# రాప్తాడులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతలతో భేటి





**అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**

సాధికార బస్సు యాత్ర డిసెంబర్ 4వ తేది రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న నేపథ్యంలో రాప్తాడులో సభ నిర్వహణ స్థలాన్ని శనివారం రాత్రి రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. మంత్రితోపాటు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి గో రంట్ల మ ఆధవ్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, జడ్పి చైర్మన్ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. యాత్రపై సమాలోచనలు చేసి విజయవంతం చేయాలని వైసీపీ నేతలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పెద్దవడుగూరు మండలంలో మాజీ ఎంపి జె.సి విస్తృత పర్యటన



మండల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న జె.సి దివాకర్‌రెడ్డి

**పెద్దవడుగూరు. డిసెంబర్ 2 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలంలో మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని అప్పేచెర్ల గ్రామంలో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, కార ్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త శక్తివంచనలేకుండా కృషి చేయాలని ఆయన కార్యకర్తలను ఉత్తేజపరిచారు. అదేవిధంగా మండల స్థితిగతులు, సమస్యలను ఆయన స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు వున్నారు.

**సమస్యాత్మక గ్రామాలపై అప్రమత్తంగా ఉండండి**

**ఈసీ నిబంధనలు అతిక్రమించి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు**

4

# విగ్రహాల పేరుమీద విద్వేశాలు రెచ్చగొట్టడం సరికాదు

❖ రాజకీయ అవసరాలు ఎత్తుగడకు కులాలు, మతాలు మధ్య చిచ్చు ❖ ఈ ప్రాంతం మనందరికీ జన్మనిచ్చిన ప్రాంతం

❖ తల్లిదండ్రులను ఎంతగా ప్రేమిస్తామో.. ఈ ప్రాంతాన్ని అంతగానే ప్రేమిస్తాం ❖ మీడియా సమావేశంలో కందికుంట



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరిస్తున్న తీరు రెచ్చగొట్టే ప్రవర్తన ఈ ప్రాంతానికి అవసరం లేదని, ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా కదిరి రాజకీయ చరిత్రలో చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా సర్కార్ నాలుగున్నర సంవత్సరాల పరిపాలన తర్వాత ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నించడం గుర్తించడం, చూపించడం జరుగుతుంటే.. ఎంపి, ఎ మ్మెల్యే సొల్లు కబుర్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కదిరి ఏం పాపం చేసిందో అర్థం కావడం లేదని 27వేల చిల్లర మెజార్టీ వస్తే 30వేలు రాసుకునే పరిస్థితుల్లో మీకు అవకాశం కల్పించేసినటువంటి కదిరి ప్రాంత ప్రజలను వైసీపీ ప్రభుత్వం ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్యాయం చేస్తున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధిని పూర్తిగా గొంతు నొక్కేసి రాజకీయాలు జరుగుతున్నాయని, ఇది ఏ మాత్రం ఈ ప్రాంతానికి మ ంచిది కాదన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మ ంత్రి అయిన మీరు ఏదైనా మ ంచి చేయాలనుకుంటే చేయాలేగాని చెడ్డ చేయవద్దని టిడిపి పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మాట ఎందుకు అంటున్నామంటే మీకు ఏదైనా రాజకీయ లాభ పేక్ష పార్టీ అభ్యర్థి తెచ్చుకోవాలంటే మీరు అవలంభిస్తున్న తీరను సరసిగ్గా లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ఎవరినైనా కొత్త అభ్యర్థిని తే వాలంటే 100 కోట్లు డబ్బులు ఇచ్చి పంపించండి మీ ప్రభుత్వం తరుపున మా ప్రాంతానికి అభివృద్ధి చెందే విధంగా నిధులు ఇచ్చి పంపించండి హర్షిస్తాం.. మా ప్రజలు కూడా ఆమోదిస్తారు. అంతేకాని ఏ మాత్రం రూపాయి ఖర్చు లేకుండా తాంబూలాలు ఇచ్చినాము.. తన్నుకోండి అనే ధోరణిలో విగ్రహాల వ్యాపారాం మొదలు పెట్టారని తెలిపారు. భూస్వామ్య పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడే తత్వం బలిజ సోదరులు కానీ, వారు ఆరాదించేటువంటి నాయకుడు కుల బాంధవుడు శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం పెట్టుకోవాలన్న ఆలోచనతో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, మంత్రి పెద్దిరెడ్డి, నిజంగా బలిజ సోదరులకు మంచి చేయాలని అనుకుని ఉంటే మీరేమో తాంబూలాలు ఇచ్చి పోండి అంటారు, మీ ప్రజా ప్రతినిధి ఏమో పోలీసులపై ఒత్తిడి తెచ్చి వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. బలిజ సో దరులకు చేతులెత్తి కోరుకుంటున్నా రాజకీయాలకు బలి కావద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మీకు ఆకాంక్ష ఉండవచ్చు. మీ ఆలోచన తప్పుకాదు, కానీ మీరు ఆదరించాలనుకున్నారో, ఆచరించాలని అనుకున్నారో.. ఆశ్రయించినారో ఆ నాయకులు మీ ఆలోచనలను గాని, అసలు ఈ ప్రాంత అభివృద్దిని కాని పట్టించుకునే వారు కారన్నారు. మీ అభిష్టానిన నెరవేర్చే సంకల్పం వారికి ఉండదని తెలిపారు. అదే ఉంటే మీపైన కేసులు ఉండవని ఇప్పటికైనా బలిజ సోదరులను ఒకటే కోరుతున్నా నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే మీరు వదిలేయండి వారు విగ్రహం పెడితే ప్రతిపక్ష పార్టీగా మేము ఏమీ అభ్యంతరం చెప్పమన్నారు. వారు పెట్టని పక్షంలో ఈ రోజు మీకు మాట ఇస్తున్నాం.. ఈ ప్రాంతాన్ని టెంపుల్ టూరిజం సర్క్యూట్ కింద మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలోనే లేనటువంటి ఎత్తైన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని

మిగతా 3లో...

## బిఎల్ఓలు ఎవరి ఒత్తిడికి లొంగకుండా చట్ట పరిధిలో వ్యవహరించాలి

**- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



వెరిఫికేషన్ చేస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

మున్సిపాలిటీ కేంద్రం లో గూబనపల్లి, విద్యా నగర్, ఎలిమెంటరీ నార్త్, హై స్కూల్ నార్త్‌లో ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఓ టర్ వెరిఫికేషన్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పరిశీలించారు. అక్కడ ఉన్న బూత్ లెవెన్ అధికారులతో, బూత్ లెవెల్ ఏజెంట్లతో చర్చించడం జరిగింది. ప్రతి బూతులోనూ ఫారం-6, ఫారం-7, ఫారం-8 అంటే ఓ టర్ల నమోదు, ఓటర్ల తొలగింపు, ఓటర్ల అడ్రస్ మార్పు, వంటి వివరాలను బిఎల్ఓలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మీరు ఎవరి ఒత్తిడి లొంగకుండా చట్ట పరిధిలో వ్యవహరించాలి. వాలెంటీర్ల ప్రమేయం లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆర్జి శివశంకర్, జయప్ప, దోణప్ప, నరేష్, మాజీ కౌన్సిలర్ జిపి నారాయణ, షామీర్, మునీర్, నారాయణ, మాజీ డీలర్ బసవరాజు, మాజీ డీలర్ రామాంజినేయులు, గోపాల్, పాలబండ్ల రామన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పడమటి కోడిపల్లిలో ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు

**బ్రహ్మసముద్రం డిశంబర్ 02 ప్రభాతవార్త,**

మండలంలోని పడమటి కోడిపల్లిలో మహర్షి వాల్మికి జయంతిని ఘనంగా నిర్వహించారు వాల్మికి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన వాల్మికులు తీర్థ ప్రసాదాలు ప్రజలకు అందించారు అనంతరం వాల్మికి చిత్రపటాన్ని గ్రామ వీధుల్లో వూరేగింపు చేసి వాల్మికి జయంతిని వాల్మికి పెద్దలు పిల్లలు అనందోత్సాహంతో డీజేతో అడుతూ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

## నూతన స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన తహశీల్దార్ వాణిశ్రీ

**బ్రహ్మసముద్రం డింశంబర్ 02 ప్రభాతవార్త,**



ఓటర్ల స్పెషల్ డ్రైవ్‌లో తహశీల్దార్

మండల వ్యాప్తంగా శనివారం నూతన ఓటర్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అధికారు లు నూతన ఓటర్లు నమేదు చేసుకొన్న ఓటుహక్కును పరిశీలిం చి వారిని అర్హులుగా వున్నారా లేదాఅన్న విషయంపై ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఓటర్ల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన తహశీల్దార్ వాణిశ్రీ వారు చేస్తున్న ప్రత్యేక ఓటర్ల డ్రైవ్‌ను క్షేత్రస్థాయిలోపరిశీలించారు,ఈకార్యక్రమంలో డిప్యూటీతహశీల్దార్ శ్రీనాథ్ రెడ్డి, అర్ఐ నాగిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ అచ్చూత్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## కూలిన వంతెనను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి... బిజెపి జింక వసుంధర..

**కణేకల్లు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



కూలిన వంతెనను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు...

మండల కేంద్రంలోని గంగలాపురం పోవు దారిలో హెచ్ఎల్‌సి వంతెన గత వారం రోజుల క్రితం కూలిపో యింది ఈ వంతెనను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర శనివారం బిజెపి నాయకులతో కలిసి కూలిన వంతెనను పరిశీలించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర మాట్లాడుతూ ఈ వంతెన కూలడం వలన గంగలాపురం, రచ్చుమర్రి గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి, దాదాపు 60వేళ్ల కిందట నిర్మించిన బ్రిడ్జి పది ఏళ్ల క్రితమే శిథిలావస్థలో ఉందని గుర్తించి నూతన బ్రిడ్జి నిర్మించాలని చేపట్టిన పనులు గత ప్రభుత్వము నేటి ప్రభుత్వం నిర్లక్ష్యం వలన బ్రిడ్జి అసంపూర్తిగా దిష్టిబొమ్మలా ఉందన్నారు. చెరువు కట్టపై ఉన్న రైతులు తమ పంటను తీసుకువెళ్లాలని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాత్కాలికంగా వంతెన నిర్మాణం చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ వంతెన కూలిపోవడం వలన చెరువులో రెండో పంటకి నిల్వ ఉండాల్సిన నీరు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ హీరోజీరావు, జిల్లా లీగల్‌సెల్‌కో కన్వీనర్ శ్యామల, సీనియర్ లీడర్ మీసాల రవి, విజయ్‌కుమార్, కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభుఉ్యలు హెచ్ నాగబూషణ, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలి...

**జిల్లా కన్స్యూమర్ సభ్యుడు చాల్లా కిషోర్ చౌదరి.**



సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్‌చౌదరి...

**కణేకల్లు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పట్ల ప్రతిఒక్క రూ అవగాహన కల్పించుకోవాలని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిలర్, డైరెక్టర్ చల్లా కిషోర్‌చౌదరి అన్నారు. కణేకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందలాది మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅథిథులుగా రాష్ట్రఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ సభ్యులు చల్లాకిషోర్‌చౌదరి, పాల్గొని ప్రసంగిస్తూ 1986 డిసెంబర్ 24వతేదీన పార్లమెంట్‌లో చట్టంఆమోదించబడిందని, వస్తువులు విక్రయిం చు వారందరూ వినియోగదారులే కొన్న వస్తువులలో నాణ్యత ఉందో లేదో, కల్తీ ఉందేమోఅని తెలుసుకోవాలని ఎంఆర్‌పి రేటు చూడాలని, మ్యాన్ఫా చరింగ్ డేట్ చూడాలని, ఎక్స్‌పర్ డేట్‌చూసి కొనాలని, ప్రతి దానికి బిల్లు రసీదు తీసుకొంటే వస్తులోపం ఉంటే అది ఏదైనా కన్స్యూమర్ కోర్ట్‌లో కేసులు ఫైల్ ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు పౌరసర ఫరాల అధికారి వారి ఆదేశానుసారం రానున్న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించేందుకే వచ్చామన్నారు. పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకొని సమాజంలో మెలకువగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సమైఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలినా చౌదరి, లింగ ప్రసాద్, రొళ్ల రాజేష్ పాల్గొన్నారు.

## బిసిసెల్ అధ్యక్షులుగా చంద్ర....

**డి.హీరేహాళ్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



బిసిసెల్ అధ్యక్షున్ని సన్మానిస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి...

మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షుడిగా పులకుర్తి చంద్రశేఖర్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, ఇతర నాయకులు ఆయన ఎంపికను ఏకగ్రీవంగా బలపరిచారు. ఆయన ఎన్నికను స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి డి.హీరేహాళ్ మండలపరిధిలోని ఎమ్మెల్యేతోటలో సన్మానించి అభినందించారు. ఈ నెల 5వ తేదీన సామాజిక యాత్రలో భాగంగా రూట్ మ్యాప్ నిర్ధారించేందుకు రాయదుర్గ విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కార్తీక మాసం వన భోజనాల విందుకోసం ఎమ్మెల్యే తోటకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎంపికైన ఆయా మండలాల వివిధ సామాజిక వర్గాల నాయకులను సన్మానించి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. డి.హీరేహాళ్ మండల బిసిసెల్ అధ్యక్షుడిగా ఎంపికైన పులకుర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నాకు ఈ భాధ్యత అప్పగించిన మా నాయకుల అభిప్రాయాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ బాధ్యతగా మలుచుకుంటానని తెలుపుతూ ఆయన ఎంపికకు కృషి చేసిన వాళ్లందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, యదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు మంజు, ఖాసీంపీరా, నాగయ్య, నల్లబండ్ల వద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజీ భవన నిర్మాణం కోసం భూమి పూజ

**కుందుర్పి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



భూమి పూజ చేస్తున్న అధికారులు

మండలంలోని బండమీదపల్లి గ్రామంలో ఏయఫ్ ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో కుందుర్పి మండల రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంస్థ (ఎఫ్‌పిఓ) ఏర్పాటు చేసుకున్న 706 మంది సభ్యులు కలిసి మండలంఒలని రైతులు పండించిన ఉత్తర్పులను టమోటా, చింతపండు, వేరుశనగ, కందులు మొదలగునవి నిల్వ ఉంచుకోవడనాఇకి కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంకు డైరెక్టర్ మల్లారెడ్డి చేతులు మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కోల్డ్ స్టో రేజ్ నిర్మాణానికి ఎపిఎఫ్ఈఎస్ సంస్థ తరపున ప్రభుత్వ నిధులు రూ.5.5 కోట్లతో మంజూరు చేయడం జరిగింది. వెంకట్, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ నుంచి సిఓఓ మురళీ కృష్ణ, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ ప్రాంతీయ అధ్యక్షునిగా సత్యంబాబు ఏకగ్రీవంగా ఎన్నిక

**కంబదూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త:**



సత్యం బాబు

కంబదూరులోని గ్రంథాలయంలో విధులు విర్వహించే గ్రంథాలయ ఉద్యోగి సత్యం బాబు ప్రాంతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం విజయవాగలో జరిగిని రాష్ట్ర గ్రంథాలయ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కల్లేపల్లి మధుసూధన రాజు కార్యవర్గ సభ్యులు సత్యం బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కామన్న,రాష్ట్ర సహాయకులుగా శ్రీనివాసులు ఎంపికయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గ్రంథాలయ కార్యదర్శికి ప్రత్యేక ధన్యవావాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు

**కంబదూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:**



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన మహమ్మద్ రఫీ పదివేల రూపాయలు శనివారం పాఠకులకు విరాళంగా ఇచ్చారు. పేద విద్యార్థుల కోసం పాఠశాలలో ఉన్న వివిధ సమస్యల కోసం ఖర్చు చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మహ్మద్ రఫీని ఘనంగ అభినందించారు.ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తెలిపిన విషయాలు గుర్తుంచుకోని బాగా చదువుకోవాలని రఫిక్ అన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**లేపాక్షి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందచేస్తున్న టిడిపి నాయకులు

లేపాక్షి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఉప్పర ఆదినారాయణ గత కొంతకాలంగా బ్రెయిన్‌క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. దీనిని గమనించిన టిడిపి నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. నెలరోజుల క్రితమే ఎమ్మెల్యే బాలకృష్ణ పది వేల రూపాయలను అందించడం జరిగింది. ఆదినారాయణ కర్నూల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వెంటనే ఎమ్మెల్యే బాలకృష్ణ దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబానికి 10 వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్బంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉప్పర ఆదినారాయణ మృతి టిడిపికి తీరనిలోటన్నారు. మరింత ఆర్థిక సాయం చేసేందుకు అంత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు గంగిరెడ్డి, జయకృష్ణారెడ్డి, ఎంపిటిసి గంగాధర్, నాగరాజు, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మణమూర్తి, క్రిష్టప్ప, అమర్‌నాథ్, శ ంకరప్ప, రామచంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి

**కనగానపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చంద్రాచర్ల గ్రామానికి చెందిన నరసింహులు 78 సంవత్సరాల వృద్దుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు పోలీసుల వివరాల మేరకు మృతుడు భార్య నరసమ్మకు అనంతపురం వెళ్లి వస్తానని చెప్పి నడుచుకుంటూ నేషనల్ హైవే 44 సీతారంపల్లి రకాస్‌లో ఆటోకు ఎక్కడం కోసం నిలబడి ఉన్న నరసింహులను బెంగుళూరు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని భార్యతోపాటు ఒక క ఉమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై హనుమంతరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిట్స్ వ్యాధితో స్వర్ణకారుడు మృతి

**హిందూపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



మృతి చెందిన రామాంజి

హిందూపురం రూరల్ చౌళూరు గ్రామానికి చెందిన రామాంజి (38) అనే స్వర్ణకారుడు ఫిట్స్ వ్యాధితో మృతి చెందాడు. రామాంజి స్వర్ణకారునిగా పనిచేస్తూ హిందూపురం పట్టణంలోని విద్యానగర్‌లో స్థిరపడ్డాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఆర్టీసి బస్టాండ్ వద్ద వున్న ఒక హోటల్ ముందు ద్విచక్రవాహనాన్ని ఆపిన వెంటనే ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా కిందపడిపోయాడు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య వుంది.

## వైభవంగా శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం

**హిందూపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పట్టణంలోని ప్రసిద్ధి శ్రీగుడ్డం రంగనాథ స్వామి ఆలయంలో శనివారం శ్రీరంగనాథ స్వామి కళా ్యణోత్సవం వైభవంగా జరిగింది. తొలుత స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మేళతాళాల మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఫలించిన పోరాటం.. కార్మికులకు గ్రాడ్యుటీ పంపిణీ

**హిందూపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



కార్మికులతో యూనియన్ నాయకులు రవి

స్థానిక తూమకుంట పారిశ్రామికవాడలో గురునానక్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటీ కోసం పారిశ్రామికవాడ కార్మిక సంఘం చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. ఈ మేరకు శనివారం ఫ్యాక్టరీ యజమాని అవతార్‌సింగ్, కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ చేతుల మీదుగా కార్మికులకు గ్రాడ్యుటీ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికుల పక్షాన చేసిన పోరాటానికి మద్దతు ఇచ్చిన రాజకీయ పక్షాలు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగాహన ర్యాలీ

**లేపాక్షి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో తహశీల్దార్ బాబు ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష నేతృత్వంలో లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నంది విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. సమాజాభివృద్ధిలో నేటి యువత ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకున్న రోజునే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి పంచాయతీ కేంద్రంలోను బూత్ స్థాయి అధికారులు వుంటారని వారి దగ్గర ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత మీదేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి శివన్న, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, క్రిష్టప్ప, పెద్దయ్య, హరిప్రసాద్, ఆదినారాయణ, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా నల్లలమ్మ స్వామి విగ్రహ ప్రతిష్ట

**కనగానపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని తూముచెర్ల గ్రామంలో శనివారం నల్లలమ్మ స్వామి దేవాలయం ప్రారంభం అలాగే నల్లలమ్మ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉన్న పెళ్లైయిన ఆడపడుచులకు తల్లిదండ్రులు, తోబుట్టువులు ఇచ్చిన కొత్త చీరలతో ఒడి బియ్యంతో ఊరేగింపుగా వెళ్లి నల్లాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టకు చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందించారు.

## మృతురాలికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సవితమ్మ

**రొద్దం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

రొద్దం గ్రామ పంచాయితీ కన్వీనర్ చంద్రశేఖర్‌నాయు డు అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమెతోపాటు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ ఎంపిపి నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, ఐ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిరెడ్డి, మంజునాథ్, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రొద్దం గ్రామ పంచాయితీ కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడుకి మాతృ వియోగం

**రొద్దం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు బికె.సాయి

పెనుకొండ నియోజక వర్గం రొద్దం గ్రామ పంచాయితీ కన్వీనర్ చంద్రశేఖర్‌నాయుడు అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీ సత్యసాయిజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బికె. పార్థసారధి కుమారుడు సాయికళ్యాణ్ అక్కడికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, మాజీ ఎంపిటిసి చంద్రనాయక్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## 4 నుండి పేర్లు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- ఎంపిడిఓ మునిస్వామి**

**అమరాపురం,నవంబర్ 2,ప్రభాతవార్త:**



క్రికెట్ కిట్లను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలో ప్రభుత్వ ప్రవేశ పెట్టిన అడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 4వ తేది నుండి యువతీ యువకులు పేర్లు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ మునిస్వామి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ప్రభుత్వం నుండి వచ్చిన క్రీడా పోటీల కాట్లను ఎంపిడిఓతో పాటు స్థానిక ఎంపిపి ఈరన్న,ఎంపిటిసి జయరామ్ తదితరుల సమక్షంలో పరిశీలించారు.ఇప్పటి వరకు అమరాపురం మండలానికి 45 క్రికెట్ కిట్లు,45 వాలి బాల్ కిట్లు,40 సెటిల్ రాకెట్లు,30 రింగులు వచ్చినట్లు త్వరలోనే సంబంధిత సచివాలయ సిబ్బంది ద్వారా పిఈటిలకు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేషన్ అధికారి భాస్కర్,స్థానిక నాయకులు అంబరీష్ బాబు,గాలి దానే గౌడ్,ఉదగూరు శివ తదితరులు పాల్గొన్నారు.

## హేమవతిలో విద్యుత్ వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్ బిగింపు

**అమరాపురం,నవంబర్ 2,ప్రభాతవార్త:**



ట్రాన్స్ఫర్మర్లకు మీటర్లు బిగిస్తున్న దృశ్యం

మండల పరిధిలో హేమవతి గ్రామం నందు రైతుల వ్యవసాయ పోలాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లకు మీటర్ బిగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.వైసిపి ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం క్రింద వీటిని బిగిస్తున్నట్లు ఏఈ సిద్ధేశ్వర తెలిపారు.ముఖ్యంగా ఈ విద్యుత్ మీటరు ద్వారా డైరెక్ట్ బునిఫిట్ ట్రాన్స్ఫర్ రైతులకు సమస్య లేకుండా ప్రత్యేక కెపాసిటర్లు కూడా వేయడం జరుగుతుందన్నారు.వ్యవసాయ బోర్లకు సంబంధించి బిల్లులు వైయస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కింద ప్రభుత్వమే భరిస్తున్నట్లు ఆయన తెలిపారు.మీటర్లతో పాటు ఎంసిబి కెపాసిటర్ లను ఏర్పాటు చేస్తూ ఉండడం ద్వారా రైతులు మోటారు స్టార్టర్లు చెడిపోతే అక్కడే ఎంసిబి ఆఫ్ చేసి రిపేరి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.

## స్వీప్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన

**అమరాపురం,నవంబర్ 2,ప్రభాతవార్త:**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్

మండల పరిధిలోని రమణ మహర్షి డిగ్రీ కళాశాల యందు శినివారం స్లీప్ కార్యక్రమం పై అమరాపురం తహశీల్దార్ రమేష్ బాబు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారత ఉన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ 18 ఎండ్లు నిండిన యువతి యువకులు ఓటరు జాబితాలో చేర్చాలని అదేశాలకు అనుగుంగ ఓటరు జాబితాలో చేరని వారు తక్షణం ఫారం-6ను నమోదు చేసి బిఎల్ఓలకు అందజేయాలని ఆయన సూచించారు.ఇప్పటికే ఓటరు జాబితాలో చేరి చేర్పులు,మార్పులు ఉంటే సరి చేసుకోవడానికి కూడా అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దరఖాస్తు ఫారాలను కూడా తహశీల్దార్ సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప మరియు వీఆర్ఓ,తహశీల్దార్ కార్యాలయం సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మద్దనకుంట మంజునాథ్,ఈరన్న పాల్గొన్నారు.

## ఎంపీపీ యం.నరసింహులును సన్మానించిన బంగారు దుకాణాల యజమానులు

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

నూతనంగా మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన యం.నరసింహులును పట్టణంలోని బంగారు నగల దుకా ణాల యజమానులు ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దుకాణాల యజమానులు శనివారం మధ్యాన్నం ఎంపీపీకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణమహల్ దుకాణం నిర్వాహకులు సోమశేఖర్, మేటి బసవరాజు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైసీపీ నాయకులు వ్యాసాపురం ఉలిగప్ప పాల్గొన్నారు.

## కోర్టు చొరవతో మెరుగుపడిన తాగునీటి సరఫరా..!

**-విచారణలో తెలియజేసిన కాలనీ మహిళలు**

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



కాలనీకు చెందిన మహిళలతో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ డి.దుర్గా కళ్యాణి

పట్టణంలోని 8వ వార్డు పాతపేటలో గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్య కోర్టు చొరవతో మెరుగుపడింది. అక్టోబర్ 27న కాలనీకు చెందిన మహిళలు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కోర్టును ఆశ్రయించిన క్రమంలో కోర్టు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే శనివారం స్థానిక మున్సిఫ్ మేజి స్ట్రేట్ కోర్టులో ఈ విషయమై విచారణ జరిగింది. మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఫమీదాతోపాటు సమస్యను కోర్టు దృష్టికి తీసుకొచ్చిన పాతపేట మహిళలతో మాట్లాడారు. ఇదివరకటితో పోల్చితే ఇప్పుడు తాగునీటి సరఫరా బాగా మెరుగుపడిందని మహిళలు మేజిస్ట్రేట్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కోర్టు చొరవ కారణంగా నేడు నీళ్లు తాగగలుగుతున్నామని హర్షం వ్యక్తం చేశారు.

## 5న మేజర్ గ్రామ పంచాయతీలో ఇనుము తుక్కు బహిరంగ వేలం

**-పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్**

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలోని ఇనుము తుక్కు (ఐరన్ స్క్రాబ్) చెత్త సేకరించు రిక్షాలు, పైపులు, రేకులు, ఐరన్ పోల్స్, ట్రాక్టర్ ట్రాలీ భాగాలు తదితరాలను ఈనెల 5వ తేదీన మంగళవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు 5,000 రూపాయలు డిపాజిట్టు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చున్నారు. పంచాయతీ కార్యాలయం పనివేళల్లో సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని కార్యదర్శి సూచించారు.

## కుల గణనపై సమావేశం

**అగళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

కుల గణనపై సామాజిక ఆర్థిక స్థితిగతుల ఆధారంగా కుల గణన చేపట్టనున్నట్లు ఎంపిడిఓ రవి ప్రసాద్ తెలిపారు. ఈ కుల గణనపై ఎంపిడిఓ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6వ తేదిన ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామని ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిపి, జడ్పిటిసి విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు అన్ని శాఖలఅధికారులు హాజరు కావాలని కోరారు.

## సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

**- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి**

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పూల బొకేను అందిస్తున ఆలూరు సాంబశివారెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని నాయిన వారి పల్లి వద్ద శింగనమల పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది దీంతో సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. భారీ ప్రాజెక్టు మంజూరు చేయడంతో మా ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అందుకు ఎంతో రుణపడి ఉంటామని ముఖ్యమంత్రికి ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హేమచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**- అనంతలో అన్నదానం చేసిన సాకే శివశంకర్**



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను అనంతపురం నగరంలో సాకే శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. హేమచంద్రారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ఆ దేవున్ని ఆశీస్సులు ఎల్లప్పుడు ఆయన కుటుంబానికి ఉండాలని సాకే శివశంకర్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి ఇండస్ట్రీయల్ ప్రొఫైటర్ చింతల రాయుడు, మంత్రి ఆంజినేయులు, శాంతికుమార్ రమేష్ పాల్గొన్నారు.

## ఎపివిబిఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నల్లపోతుల నాగార్జున

అనంతపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త బ్యూరో



ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘానికి చెందిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నల్లపోతుల నాగార్జునను నియమించినట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయ డాక్టరు విక్రమ్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు శనివారం నియామక ఉత్తర్వులను నాగార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపివిబిఎస్ యూత్ వింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించామని, ఆయన మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడాలని అన్నారు. ఎపివిబిఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులయిన నల్లపోతుల నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తమపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని అన్నారు. రాష్ట్ర నాయకుల సూచనల మేరకు సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలను ఏర్పాటు చేసి సమాజ ఐక్యత, అభివృద్ధి, సాధికారత అనే లక్ష్యం కోసం పోరాడుతానని తెలిపారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై కేంద్ర బృందం సర్వే



సర్వే చేస్తున్న కేంద్ర బృందం

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కేంద్ర బృందం సర్వే నిర్వహించారు. శనివారం మెడికల్ ఆఫీసర్ శంకర్ నాయక్, సిహెచ్ఓ గంగాధర్ మాట్లాడుతూ.. ఈ సర్వే ఆరోగ్య సేవలకు సంబంధించినది, ప్రజలకు ఏ స్థాయిలో ఆరోగ్య సేవలు అందుతున్నాయో అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సర్వే అన్నారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భవతుల సేవలు, ఆసుపత్రిలో కాన్పులు, పుట్టినప్పటి నుంచి పిల్లలకు టీకాలు, కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్దతులు, శాశ్విత పద్దతులపై, క్షయ వ్యాధి చికిత్స, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలపై జాతీయ కుటుంబ ఆరోగ్య కార్యక్రమాలపై నిదన వాడ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం టీం లీడర్ రజిత, సభ్యులు ఆదిలక్ష్మి, సంధ్య, సవిత, వెంకటేష్, రాహుల్, నగేష్‌లు పాల్గొన్నారు. హెల్త్ ప్రొవైడర్ రాధ, శ్వేత, ఎఎన్ఎం వరలక్ష్మి, ఆశాకార్యకర్తలు పెద్దక్క, స్వర్ణక్కలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతి శనివారం నో బ్యాగ్ డే

**సంజీవరాయ విద్యానికేతన్ కరస్పాండెంట్ రామాంజినేయులు**



ప్రొవిజినల్‌డే సందర్భంగా విద్యార్థులు

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రతి శనివారం విద్యార్థులకు నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండ లపరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామంలోని సంజీవరాయ విద్యానికేతన్ కరస్పాండెంట్ రామాంజినేయులు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో ఆయన ప్రొవిజనల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నలుగురు విద్యార్థులతో పాఠశాల ప్రారంభించి నేడు 300 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తోందని విద్యానికేతన్‌లో తల్లిదండ్రులు లేని అనాథలకు పూర్తిగా ఉచిత విద్య అందించడంతోపాటు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తూ దాదాపు 15 మంది విద్యార్థులు అనాథలు ఉన్నట్లు ఆయన తె లిపారు. విద్యార్థులకు నాణ్యమైన చదువు కోసం ఉన్నత చదువులు చదివిన వారిని బోధన కోసం నియమించడం జరిగిందన్నారు. పాఠశాల మొత్తం ఇంగ్లీష్, తెలుగు మ ఈడియం పిల్లలకు బోధించడంలో ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో నైపుణ్యం కలవారన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో పేద విదాద్యర్థులు, అనాథ పిల్లలు ఉంటే తమ పాఠశాలలో కచ్చితంగా చేర్పించుకుంటామని, పేద వాడి తలరాత మార్చాలంటే ఒక్క చదవుకే సాధ్యమన్నారు.

## సామాజిక బస్సు యాత్రపై నేతలతో సమాలోచన





మడకశిర వైకాపా నాయకులతో మాట్లాడుతున్న మంత్రి రామచంద్రారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

త్వరలో మడకశిరలో వైసీపీ తరపున జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా ఏర్పాట్ల గురించి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం రాత్రి మడకశిర వెళ్లారు. అక్కడ వైసీపీ నేతలతో మంత్రి సమాలోచన చేశారు. బస్సు యాత్ర విజయవంతం చేయాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు

**- భక్తి శ్రద్దలతో అయ్యప్పస్వామిని గ్రామంలో ఊరేగించిన భక్తులు -అయ్యప్ప స్వామి ముందు దీపాలు పట్టుకున్న చిన్నారులు**



సిండికేట్‌నగర్‌లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న స్వాములు



అయ్యప్ప స్వామి ముందు దీపాలు పట్టుకున్న చిన్నారులు.



అయ్యప్పస్వామిని తమ పిల్లలతో దర్శించుకుంటున్న మహిళా.

అనంతపురం బ్యూరో,డిసెంబర్02 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో అయ్యప్పస్వామి గ్రామోత్సవ వేడుకలు అయ్యప్పస్వామి మాల,వివిధ స్వాముల మాల దరించి స్వాములు శనివారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో డిసెంబర్ మొదటీ వారంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవంను నిర్వహించడం జరుగుతుందని అయ్యప్పస్వామి విగ్రహాలను రథంలో ఉంచి గ్రామం మొత్తం అయ్యప్పస్వామి మాల,వివిధ రకాల స్వాముల మాలలు దరించిన స్వాములతో కలిసి భజనాలు చేస్తు గ్రామంలో తిరిగి అయ్యప్పస్వామి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామోత్సవంలో చిన్నారి పిల్లలు స్వామి రథం ముందు దీపాలు పట్టుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఊరేగింపు అనంతరం అంజినేయస్వామి దేవాలయం సమీపంలో గ్రామ ప్రజలకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు.

## విగ్రహాల పేరుమీద విద్వేశాలు రెచ్చగొట్టడం సరికాదు

మొదటిపేజీ తరువాయి...

తిమ్మమ్మ మర్రిమానులో ప్రతిష్టిస్తామన్నారు. అదే చిత్తశుద్ది ఉంటే వారు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మీరు సమాజానికి అవసరమని రాజకీయ పార్టీలకు అవసరమని ఈ సందర్భంగా బలిజ సోదరులకు విజ్ఞప్తి చేశారు. పెద్దిరెడ్డి వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. విగ్రహాల పేరు మీద విధ్వంసాలకు, రాజకీయ అవసరాలు, ఎత్తుగడలకు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ర ఆజకీయ లబ్ది పొందాలని చూసే వారికి ఒక్కటే చెబుతునా న్ఈ ప్రాంతం మనందరికీ జన్మనిచ్చిన ప్రాంతం తల్లిదండ్రులను ఎంతగా ప్రేమిస్తామో.. ఈ ప్రాంతాన్ని సైతం అంతగానే ప్రేమిస్తామన్నారు. మంత్రి మీ ఊరు ఏ విధంగా బాగుండాలని కోరుకుంటావో మేము కూడా ఈ ఊరు బాగుండాలని, రాజకీయాలకు అతీతంగాకోరుకుంటామన్నానరు. మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా కొందరు ప్రవర్థిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఎవరి విగ్రహాలు పెట్టుకున్నా మతానికో, కులానికో ఆపాదించాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నవారు ఎందుకు చేయలేదో బలిజ సోదరులు ఇతర మతస్తులు కావచ్చు ఆలోచన చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రెచ్చగొట్టే ప్రవర్తన ఈ ప్రాంతానికి అవసరం లేదని, మంత్రి పెద్దిరెడ్డి, ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా కదిరి రాజకీయ చరిత్రలో చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మీరు ఆచరణ సాధ్యం కానటువంటి కార్యక్రమాలు అధికారాన్ని అడ్డంపెట్టుకని ఏదో తప్పించుకునే ధోరణిలో బలిజ సోదరులను బలిపశువులగా చూస్తున్నారని, ఇది ఏ మాత్రం తగదన్నారు. తలుపులలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం పె ట్టుకున్నప్పుడు ఎవరి మీద కేసులు లేవని కదిరిలో ఎన్టీఆర్, వేమారెడ్డి, నిజవలి, ఇందిరాగాంధీ, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలు పెట్టినప్పుడు ఎవరిపైనా కేసులు లేవని కదిరిలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం పెట్టుకుంటే ఎందుకు కేసులు నమోదు చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. పుల్లనూరు అంగళ్లలో గొడవలు జరిగితే కదిరిలో ధర్నా చేస్తున్నటువంటి వారి పేర్లు ఆ కేసులో నమోదు చేశారని, ఆ ప్రాంతానికి సంబంధం లేని వారిని రాజకీయ కక్షతో నమోదు చేశారని ఆరోపించారు. అక్రమ కేసులకు బయపడే ప్రసక్తే లేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరిస్తున్న శైలి, ప్రవర్తిస్తున్న తీరు, రెచ్చగొట్టే విధానం మార్చుకోవాలని ఈ సందర్భంగా కందికుంట హెచ్చరించారు.

## బలిజ వనభోజన కార్యక్రమానికి తరలి రండి



దండు శ్రీ నివాసులు

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులంతా నేడు జరగబోయే బలిజ కార్తిక వనభోజన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని బలిజ కుటుంబ సభ్యులు, జిల్లా కేంద్రం సమీపంలోని తడకలేరు వద్ద ఏర్పాటు చేసిన వన భోజన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

## గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీలో ముగ్గురికి చోటు







పి.కమ్మన్న, హెచ్.శ్రీనివాసులు, హెచ్.సత్యంబాబు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఈ నెల 1న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా కల్లేపల్లి మధుసూధన్‌రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన పి.కమ్మన్న, సహాయ కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన హెచ్.శ్రీనివాసులు, ప్రాంతీయ అధ్యక్షులుగా హెచ్.సత్యంబాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక పట్ల అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## దొంగ ఓట్లను తొలగించాలి

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ధనుంజయ్‌నాయుడు**

రాప్తాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఎలక్షన్ డిటికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి పంచాయితీలో బూత్ నెంబర్ 127 నుంచి 134వ బూతు వరకు ఉన్నటువంటి ఓటరు జాబితాలో కొత్తగా ఈ మధ్యన ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం కరెంటు బిల్లుతో ఓటరు నమోదు అన్యాక్రాంతానికి గురి చేస్తున్నారని అలాంటి వాటిని పరిశీలించి రద్దు చేయాలని ప్రసన్నాయనపల్లి పంచాయితీ టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయ నాయుడు ఎలక్షన్ డీటీ మల్లికార్జునకి వినతిపత్రం ఇచ్చిన తెలియజేశారు. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ.. ప్రసన్నాయనపల్లి పంచాయితీలో ఏ పార్టీకి సంబంధించిన వారైనా పూర్తి ఆధారాలతో ఓటర్ నమోదు చేయించుకోవాలని లేని పక్షంలో వారి ఓటును ఓటర్ జాబితాలో నమోదు చేయకూడదని అన్నారు. పంచాయితీలో చాలా మంది దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలస వచ్చి ఇక్కడ కూడా ఓటు నమోదు చేయించుకుంటున్నారని అలాంటి వారికి ఆయా ప్రాంతాలలోనూ, ఈ పంచాయితీలో కూడా ఓటు ఉంటుందని అలాంటి వారిని అధికారులు పరిశీలించి ఆధార్‌కార్డును, రేషన్ కార్డును పరిశీలించి ఓటు నమోదు చేయాలని శనివారం ఎలక్షన్ డిటిని కలిసి ప్రసన్నాయనపల్లి పంచాయితీలో జరుగుతున్నటువంటి ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని వాటి గురించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ డిటి మల్లికార్జునకి వివరించి వినతి పత్రం ఇచ్చి ఓటర్ జాబితాను పరిశీలించి జాబితాలో చేర్చాలని ధనుంజయనాయుడు పేర్కొన్నారు.

## విద్యార్థి అనుమానాస్పద మృతిపై విచారణ చేపట్టాలి

**- వరుస మరణాలకు కారకులెవరు సాకే హరి**



నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హరి తదితరులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

నలంద కాలేజీలోని ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేపసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శనివారం నలంద కాలేజ్ హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థి సుధ అనే అమ్మాయి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతి చెందిన తీరు అనేక సందేహాలకు తావిస్తుందని నాల్గవ అంతస్తు నుంచి కింద పడితే రక్తపు మరకలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అలాగే హాస్టల్ నిర్వహకుడు రకరకాలుగా మాట్లాడడం ఏమిటన్నారు. అమ్మాయి చదువులో మొదటి స్థానంలో ఉండేదని ఎటువంటి కుటుంబ సమస్యలు లేవని ఎందుకు ఆత్మ హత్య చేసుకోవాల్సి వస్తుందని వాపోయారు. విద్యార్థిని మృతి తర్వాత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంలో పలు విధాలుగా అనుమానాలు రేపించే విధంగా తెలిపారన్నారు. విద్యార్థినిలు ఇప్పటికే పలువురు వరుసగా చనిపోవడం జరుగుతుందన్నారు. దీనికి కారుకులెవ్వరు ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరని తేల్చడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన చెందారు. నలంగా ఇంటర్మిడియెట్ కళాశాలలో అమ్మాయిలకు రక్షణ కరువైందని హాస్టల్ భవనం గేట్లు ఎప్పుడు తెరిచే ఉంటాయని విద్యార్థినుల బాగోగులు అస్సలు పట్టించుకోకపోవడం వలన ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థిని మృతిపై సమగ్రమైనటువంటి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులతో కలిసి అదనపు ఎస్పీ, డిఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మాయి తల్లిదండ్రులు శంకర్‌గౌడ్, రమణమ్మ, బంధువులు మల్లికార్జున, అవినాష్, ఓంకార్, సురేష్, గోపాల్, ఆమ్రేష్, మైనార్టీ నాయకులు నిషార్ అహ్మద్, జెఏసి నాయకులు రామకృష్ణ, ప్రతాప్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురికాకుండా ఎస్కేయూకు ప్రహరీగోడ నిర్మించాలి

ఎస్కేయూ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 500 ఎకరాల భూమి ఉండగా, అందులో 150 ఎకరాలు ఖాళీగా ఉంది. ఆ భూమి ఆక్రమణలకు గురికాకుండా యూనివర్సిటీ చుట్టూ గతంలోనే ప్రహరీగోడ నిర్మించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. గతకొంత కాలంగా జగనన్న కాలనీ పేరుతో భూకబ్జాకు వైసీపీ నేతలు కుట్ర చేశారు. యూనివర్సిటీ కాంపౌండ్‌లోని 5 ఎకరాల భూమిని స్థానిక వైసీపీ నేతలు కబ్జా చేశారు. ఎస్కేయూ ఇంజినీరింగ్ కాలేజీ వెనుక భాగంలో కాంపౌండ్ లోపల ఉన్న స్థలాన్ని చదును చేసి, కంచె వేసి ఆక్రమించారు. యూనివర్సిటీ ప్రధాన గేటు నుంచి జెసిబిలు, ట్రాక్టర్లు, పనివారు లోపలికి వస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గత వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి హయాంలోనే యూనివర్సిటీలో భూ ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగగా, పాలకమండలి తిరస్కరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఇన్‌చార్జ్ విసి చింతా సుధాకర్ భూకబ్జా గురించి తనకేమీ తెలియనట్లు చెబుతున్నారు. ఎస్కేయూ ప్రాంగణంలో 5 ఎకరాల భూ ఆక్రమణ జరుగుతున్నా వర్సిటీ, రెవెన్యూ అధికారులు కళ్లుండి చూడలేని కబోదులుగా వ్యవహరించడం దుర్మార్గం. విద్యార్థుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన ఎస్కేయూనివర్సిటీ భూమిలో జగనన్న కాలనీ ఎలా నిర్మిస్తారు..? అని ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో అధికారం ఉంది కాబట్టి తామేమైనా చేయొచ్చన్నట్లు వైసీపీ నేతలు వ్యవహరించడాన్ని తీవ్ర తప్పుబడుతున్నాం. విశ్వవిద్యాలయాల్లో వైసీపీ దౌర్జన్యాలు, కబ్జాలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్కేయూనివర్సిటీలో భూ కబ్జాలకు కారకులైన వారిపై తక్షణ చర్యలు చేరపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలియజేశారు.

## సిసి రోడ్డు నిర్మాణం



సిసి రోడ్డు నిర్మాణం జరిగిన దృశ్యం

కూడేరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కూడేరు సచివాలయం-2లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు కడదరకుంట గ్రామంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్‌సిపి నాయకుడు జడ్పిటిసి భర్త అశ్విని హరీష్ దాదాపు 11 లక్షల వ్యయంతో కడదరకుంట ప్రాథమిక పాఠశాల పక్కన సిసి రోడ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ సిసి రోడ్డు కొలతలను శనివారం పరిశీలించడం జరిగినది. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 11 లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లు నిర్మించినట్లు పంచాయితీరాజ్ జైఈ శ్రీనివాసులు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శిస్తే సహించేది లేదు

**- జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దండగులు మారెప్ప**

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వడ్డెర నాయకులు ఎవరైనా వైఎస్ఆర్‌సిపిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వడ్డెర రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ వడ్డే వెంకట్, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళీలు గత కొన్ని నెలలుగా వైఎస్ఆర్‌సిపి పార్టీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని ఇష్టమొచ్చినట్లు విమర్శిస్తుంటే.. కేవలం వడ్డెర్లలో చీలికలు, విభేదాలు రాకూడదన్న ఉద్దేశ్యంతోనే ఇంత వరకు ఓపిక పట్టామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వడ్డెర జాతి బిడ్డలకు వడ్డే వెంకట్ ఏమి చేశారని ప్రశ్నించారు. 139 కులాల టిడిపి ఐక్యత సమావేశంలో వడ్డెర్లను కించపరిస్తే అక్కడి ఉ ఒడి కూడా సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పార్థసారధి చేసిన అవమానాన్ని నిలువరించలేక పలాయనం చిత్తగించిన వారు కూడా వైసిపిని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. దేవళ్ల మురళీ ఎందుకు అనంతపురం పార్లమెంట్ పరిధిలో టికెట్లు అడగడం లేదన్నారు. జాతిని అడ్డం పెట్టుకొని ఆయన చేసుస్తున్న మోసం అందరికీ తెలుసు అన్నారు. తాము వడ్డెర్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, వడ్డెర్లను ఏ పార్టీ ఆదరిస్తే ఆ పార్టీ వెంట బహిరంగంగా ఉంటూ ఆ పార్టీ గెలుపునకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని దండగల మారెప్ప పునరుద్ఘాటించారు.

## ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త



చిరంజీవి



రాజేష్‌గౌడ్

ఈ నెల 1న జరిగిన ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా జె.రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులుగా జి.చిరంజీవి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నరసయ్య, ఉపాధ్యక్షులుగా కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ గౌడ్, కార్యదర్శిలుగా నాగరాజు, రఫీ, కోశాధికారిగా వేణుగోపాల్‌తోపాటు 25 మందిని జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని నూతన కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఎన్నిక

గుమ్మఘట్ట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు నేహెమినాగరాజు సారథ్యంలో శనివారం రాయదుర్గం నియోజకవర్గంలో నూతన పాస్టర్స్ అసోషియేషన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా పాస్టర్ విరేష్, గౌరవ ఉపాధ్యక్షులుగా కాదలూర్ పాల్, అధ్యక్షులుగా పాస్టర్ హరికృష్ణ, సువార్త గాయకులు ఉపాధ్యక్షులుగా వరప్రసాద్, సెక్రెటరీగా బ్రదర్ పి.సతీస్ దానియేల్, జాయింట్ సెక్రెటరీగా పాస్టర్ మురుడి సురేష్, ట్రెజరర్‌గా పాస్టర్ జయరామ్, బొమ్మనహాళ్ జాయింట్ ట్రెజరర్‌గా జాన్ పాల్ గోనబావి కార్యవర్గ సభ్యులు పాస్టర్ కృప ఎర్రగుంట పాస్టర్ సురేష్, వెంకటంపల్లి పాస్టర్ రమేష్ గలగలా పాస్టర్ సంతోష్, మండల కన్వీనర్లు, రాయదుర్గం మండల కన్వీనర్‌గా మహర్షి, గుమ్మఘట్ట మండల కన్వీనర్‌గా మోషే బొమ్మనహాల్ మండల కన్వీనర్‌గా చంద్ర, కణేకల్ మండల కన్వీనర్‌గా సలోమోన్, డి.హీరేహాల్ మండల కన్వీనర్‌గా సత్యప్ప, వీరందరినీ రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ అసోషియేషన్ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది.

04ATP13_04ATP13.qxd 02-12-2023 PM 10:47 Page 1



# బస్సు యాత్రను జయప్రదం చేయండి

## బస్సుయాత్రకోసం స్థల పరిశీలన చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి...



స్థల పరిశీలన చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్ కాపు...

**రాయదుర్గం, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**
ఈనెల 5వతేదీన వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బస్సు యాత్ర రాయదుర్గంలో నిర్వహిస్తున్నామని, ఈ బస్సు యాత్ర నిర్వహించడానికి అనువైన స్థలాన్ని పరిశీలించడం కోసం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టణానికి విచ్చేశారు. పట్టణంలోని తేరు బజారు వద్ద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మరియు రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, నాయకులతో పలు విషయాలను చర్చించారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇక్కడే సమావేశాన్ని ఏర్పాటు చేశామని మంత్రికి వారు వివరించారు. భద్రతకు మరియు ప్రజలు కలవడానికి ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని వారు సూచించారు. తేరు దగ్గర నుంచి వినాయకసర్కిల్ వరకు వేలాది మంది పాల్గొనే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాచరణ్‌శ్రీ, జిల్లాపరిషత్ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, వైసీపీ నాయకులు, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, కాంతరెడ్డి, సత్యనారాయణరెడ్డి, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైస్ ఛైర్మెన్లు వలీబాషా, శ్రీనివాస్‌యాదవ్, జడ్పిటిసిలు మహేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం చెరువుకు హంద్రీనీవా నీళ్లిచ్చి ఆదుకోండి..!

-ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో జరిగిన విచారణలో వేడుకున్న రైతులు

-సమగ్ర వివరాలు అందించాలని హంద్రీనీవా అధికారులను ఆదేశించిన మేజిస్ట్రేట్



ఉరవకొండ కోర్టులో రైతులు, హంద్రీనీవా అధికారులను విచారిస్తున్న మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
కోనాపురం గ్రామ చెరువుకు హంద్రీనీవా నీటిని అందించి తమను ఆదుకోవాలని మండల పరిధిలోని కోనాపురం, చిన్నముష్టూరు చుట్టుప్రక్కల గ్రామాల రైతులు వేడుకున్నారు. చెరువుకు నీళ్లిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు పట్టణంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో ఇదివరకు ఇచ్చిన అర్జీపై శనివారం కోర్టులో విచారణ కొనసాగింది. కోర్టులో జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి విచారణ నిర్వహించారు. విచారణకు అర్జీ పెట్టుకున్న రైతులతోపాటు హంద్రీనీవా ఈఈ రామకృష్ణ యాదవ్, తనకు న్యాయమైన పరిహారం ఇవ్వడంలేదని నీరు విడుదల చేయకుండా అడ్డుకొంటున్న చిన్నముష్టూరు గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు హాజరయ్యారు. కోనాపురం చెరువుకు నీరులేకపోవడంతో వందల ఎకరాలను బీడుకు పెట్టుకోవాల్సి వస్తోందని, తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నామని రైతులు మేజిస్ట్రేట్ ముందు అవేదన వ్యక్తం చేశారు. చెరువుకు నీరిస్తే వందలాది బోర్లు రీచార్జ్ అవుతాయని 300 కుటుంబాలకుపైగా కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. దీంతో మేజిస్ట్రేట్ నీళ్ల ఎందుకు ఇవ్వలేకపోతున్నారని హంద్రీనీవా ఈఈను ప్రశ్నించారు. దీంతో ఈఈ రామక్రిష్ణయాదవ్ మాట్లాడుతూ 1.3 ఎకరాల భూసేకరణకు స ంబంధించి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం తక్కువగా ఉందని చెరువుకు నీరు ఇవ్వకుండా భూమి యజమాని అయిన రైతు శ్రీనివాసులు నీళ్లిచ్చేందుకు సిద్ధమైన సమయాల్లో పురుగుల మందు తాగుతానని అడ్డుకొంటున్నారన్నారు. పరిహారంను కోర్టులో జమ చేయడం జరిగిందని కళ్లముందర నీళ్ల ఉండి కరవు ఉన్నా రైతులకు ఎలాంటి సాయం చేయలేకపోతున్నామన్నారు. కాలువకు మరో వారం రోజులు మాత్రమే నీళ్ల వస్తాయని నీళ్ల ఇవ్వడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. దీంతో మేజిస్ట్రేట్ నీళ్లివ్వకుండా అడ్డుపడుతున్న రైతును విచారించి వివరాలు నమోదు చేసుకొని తహశీల్దార్ జి.శ్రీధరమూర్తిను కోర్టుకు రప్పించి ఆయనతో ఈ విషయమై ఆరా తీశారు. ఈ విషయమైన కోర్టు రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువరించే అవకాశం కనిపిస్తోంది.



మేజిస్ట్రేట్‌కు వాస్తవ పరిస్థితులను వివరిస్తున్న హంద్రీనీవా ఈఈ రామకృష్ణయాదవ్

# సమస్యాత్మక గ్రామాలపై అప్రమత్తంగా ఉండండి

## - జిల్లా ఎస్పి అన్బురాజన్





సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి అన్బురాజన్, పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పి

**యల్లనూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
యల్లనూరు మండలంలో సమస్యాత్మక ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పి అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పోలీసుస్టేషన్ పరిసరాలను సందర్శించి రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో అశాంతి అలజడుల సమస్యలకు కారణమయ్యే వారిపై నిరంతరం నిఘా వుంచి గట్టిగా పనిచేయాలన్నారు.
శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించేందుకు కృషి చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పెండింగ్‌లో వున్న కేసుల గురించి సిఐ సుబ్రమణ్యంను అడిగి తెలుసుకున్నారు.

# ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ చేతన్

**హిందూపురం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్ అన్నారు. శనివారం హిందూపురంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శని, ఆదివారాలతో పాటు హిందూపురం పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకున్న వారు మార్పులు చేర్పుల కొరకు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో బూత్‌స్థాయి అధికారులు వుంటారని ఏమైనా మార్పులు వుంటే చేసుకోవచ్చని తెలిపారు. మీరు ఎక్కడ ఓటరుగా నమోదు అయ్యారు అనే విషయాన్ని ఎన్‌వివిఎస్‌పి వెబ్‌సైట్ 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. అనంతరం మున్సిపాలిటీలోని పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అధికారులకు ఆయన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్‌కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ స్వర్ణలత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబును కలసిన మాజీ మంత్రి పల్లె



చంద్రబాబుతో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబును మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం విజయవాడలో చంద్రబాబు నివాసంలో పల్లె కలిసి నియజోకవర్గంలోని స్థితిగతులను వివరించారు. ఈ మేరకు అక్కడి నుండి పల్లె ఫోన్‌లో మాట్లాడుతూ, కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీకి అండగా నిలబడ్డారని ప్రశంసించారన్నారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన అక్రమ కేసులతో జైలుకు పంపించిన తీరుతో ప్రజలలోనే కాకుండా కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళనలు మీరు వారిలో నింపిన ఆత్మస్థైర్యం కూడా నేనెప్పటికి మరచిపోనని చంద్రబాబు చెప్పారన్నారు. వైసిపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని గుర్తు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొని ప్రజలలో మరింత మమేకమయ్యారని ప్రశంసించినట్లు తెలియజేశారు. రాబోయే ఎన్నికలు టిడిపికి ఎంతో కీలకమని, వైసిపి అరాచకాలను ప్రజలు చరమగీతం పాడడానికి రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో టిడిపి ఎంతో బలంగా ఉందని, మీరు పార్టీకి ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని అభినందించినట్లు తెలియజేశారు. ఇకపై కూడా నియోజకవర్గంలో పెద్ద ఎత్తు మరింత మమేకమై ఎన్నికలలో టిడిపి జెండా రెపరెపలాడించాలని నాయకులు, కార్యకర్తలను సంసిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారన్నారు. ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎదుర్కొని నిలబడిన నాయకులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు.

# ఈసీ నిబంధనలు అతిక్రమించి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు

- ఎక్కడైనా తప్పులు జరిగితే బీఎల్‌ఓలు, ఏఈఆర్‌ఓలదే బాధ్యత
- ఫారమ్-7లపై బీఎల్‌ఓలతో పకడ్బందీగా విచారణ జరుపాలి
- తహశీల్దార్లకు సూచించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



విలేఖరులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
ఎన్నికల కమీషన్ నిబంధనలను అతిక్రమించి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తహశీల్దార్లకు సూచించారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం మధ్యాన్నం జేసీ ఐదు మండలాల తహశీల్దార్లతో (ఏఈఆర్‌ఓలు) ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఫారమ్-6,7,8 గూర్చి ఆరా తీసిన జేసీ ఫారమ్-బి నోటీసుల జారీలో నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఎక్కడైనా తప్పులు బయటపడితే బీఎల్‌ఓలు మొదలు ఏఈఆర్‌ఓల వరకు ఎవరిపైనైనా చర్యలు తప్పవన్నారు. ఫారమ్-బి నోటీసులు జారీ చేసిన తరువాత నోటీసులకు సరైన సంజాయిషీ తీసుకున్న తరువాతే ఓటు తొలగింపుపై నిర్ణయానికి రావాలన్నారు. నోటీసులు జారీ చేసిన తరువాత ఓటరుతో బీఎల్‌ఓ క్షేత్రస్థాయికి వెళ్లి మాట్లాడటమో లేక ఫోన్‌లో సంప్రదించడమో చేయాలని, ఓటరు స్థానికతను నిర్ధారించే ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని, అవసరమైతే నోటీసు అందుకున్న ఓటరు నుండి వాట్సాప్ ద్వారా సంజాయిషీను తీసుకోవాలని సూచించారు. నోటీసుల విషయంలో బీఎల్‌ఏలకు తప్పక సమాచారం అందించాలని, ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, ఇతరత్రా అంశాల వారిని భాగస్వాములను చేయాలన్నారు. వారానికి ఒకసారి నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు జరిగిన ప్రోగ్రెస్‌ను పార్టీల ప్రతినిధులకు వివరించాలన్నారు. సమావేశం అనంతరం జేసీ కేతన్‌గార్గ్ విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనలను ఏఈఆర్‌ఓలకు వివరించడం జరిగిందని ఏ విషయంలోనైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని నిబంధనలను అతిక్రమించవద్దని సూచించామన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ జరుగుతోందని కాబట్టి జాగ్రత్తలు పాటించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధరమూర్తి, కూడేరు తహశీల్దార్ శేషారెడ్డి, వజ్రకరూరు, బెలుగుప్ప డిప్యూటీ తహశీల్దార్లు చంద్రశేఖర్, మహబూబ్‌బాషా, విడపనకల్లు సీనియర్ సహాయకుడు వన్నప్ప, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకుడు సాయిక్రిష్ణ వంశీ పాల్గొన్నారు.

# అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

## - కేడీపీ ప్రగతి పరిశీలన సభలో జిల్లా మంత్రి బి.నాగేంద్ర



కేడీపీ సభలో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర



**బళ్లారి, డిసెంబర్02, ప్రభాతవార్త;**
జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి సార్వజనికుల నుంచి ఫిర్యాదులు వచ్చిన పక్షంలో ఆయా శాఖల అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర యువజన సేవలు, క్రీడాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి బి.నాగేంద్ర హెచ్చరించారు. జిల్లా పంచాయతీ సభా భవనంలో శనివారం జరిగిన జిల్లాస్థాయి కర్ణాటక అభివృద్ధి రెండో త్రైమాసిక (కేడీపీ) ప్రగతి పరిశీలన సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లా ఆయుష్‌శాఖలో ఔషధాల వితరణ, చికిత్సకు సంబంధించి సార్వజనికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత శాఖకు సంబంధించి ఏమాత్రం ప్రగతి కనిపించడంలేదని అసహనం వ్యక్తం చేశారు. ఏమిటి కారణం? అని జిల్లా ఆయుష్‌శాఖ అధికారిని ప్రశ్నించారు. అధికారి ఇస్తున్న వివరాలకు, తనవద్ద ఉన్న ప్రగతి రిపోర్టులో వివరాలకు పొంతన లేకపోవడంతో సంబంధిత అధికారిని తీవ్రంగా మందలిస్తూ వచ్చే కేడీపీ సభలో ఇదే పునరావృత్తమైతే చర్యలు తప్పనిసరి అని చెప్పారు. జిల్లాలో శిశు మరణాల ప్రమాణశాతాన్ని తగ్గించాలని, అలాగే అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కొన్ని ఆస్పత్రుల్లో డబ్బు తీసుకొని ఇటువంటి చర్యలు జరుగుతుండడం తనదృష్టికి వచ్చిందని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ అధికారులు నిరంతరం నిఘా వేసి, ప్రయివేట్ ఆస్పత్రుల్లో, ల్యాబ్ కేంద్రాల్లో దాడులు నిర్వహించాలని మంత్రి నాగేంద్ర సూచించారు. సభలో పాల్గొన్న కంప్లీఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ మాట్లాడుతూ రాత్రి సమయంలో అత్యవసర సౌలభ్యానికై ఆస్పత్రుల్లో నర్సులకు ఫోన్ చేయగా ఎమ్మెల్యే ఫోన్ కాల్ అన్నదికూడా లెక్కజేయకుండా ఫోన్ స్వీకరించడంలేదని ఆరోపించారు. దీనికి మంత్రి నాగేంద్ర సంబంధిత వైద్యాధికారుల్ని మందలిస్తూ స్థానిక ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ ఎందుకు స్వీకరించడంలేదని ప్రశ్నించారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు కేంద్ర స్థానంలో ఉండి తప్పనిసరిగా విధులు నిర్వహించాలని, ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ స్వీకరించాలని హెచ్చరించారు. జిల్లాలోని వివిధ తాలూకాల్లో అమలు జరుగుతున్న వివిధ దశల తాగునీటి యోజనలు సక్రమంగా కార్యరూపం దాల్చడంలేదని అసహనం వ్యక్తం చేసిన మంత్రి నాగేంద్రతో కలిసి జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే గణేష్ తాగునీటి యోజనలకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నదని, అయితే నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, రోడ్లు మరమ్మతు కావడంలేదని ఆరోపించారు. జిల్లా తాగునీరు, నైర్మలీకరణ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. మంత్రి నాగేంద్ర మాట్లాడుతూ రెండు నెలల్లోగా పెండింగ్‌లో ఉన్న అన్ని తాగునీటి యోజనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని తీవ్రస్థాయిలో అధికారులకు హెచ్చరించారు. తాలూకా పంచాయతీ ఈవోలు కూడా తాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో శ్రద్ధ చూపాలన్నారు. ప్రగతి పరిశీలన సభలో అసంపూర్ణ సమాచారం ఇవ్వడం సరికాదని తెలిపిన మంత్రి, అధికారులు తదుపరి జరిగే సభలో పూర్తి సమాచారంతో హాజరై వివరాలు తెలపాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. సభలో గైర్హాజరైన జిల్లాస్థాయి అధికారులకు నోటీసులు జారీ చేయాలని సభలో పాల్గొన్న సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరును ఆదేశించారు. ఇదే సందర్భంలో జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి స్థలం మంజూరు విషయమై కార్మికశాఖ అధికారులతో చర్చించి సమాచారం పొందారు. వివిధ శాఖలకు సంబంధించి సభలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సభలో సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజ్, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, ఉప అరణ్య సంరక్షణాధికారి సందీప్ సూర్యవంశీ, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, జిల్లా వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కురుగోడులో సాగుభూములకు పట్టాలు ఇవ్వాలంటూ 10వ రోజుకు చేరిన రైతుల ధర్నా



నిరవధిక ధర్నాలో భాగంగా భజన చేస్తున్న రైతులు

**బళ్లారి, డిసెంబర్02, ప్రభాతవార్త;**
జిల్లాలోని కురుగోడు పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రైతులు జరుపుతున్న నిరవధిక ధర్నా ప్రదర్శన శనివారంనాటికి 10వ రోజుకు చేరింది. మల్లప్పనకెరె ప్రాంతంలో మూడు తరాలుగా భూమిలో సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నా తమకు అధీకృతంగా పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక ప్రాంత రైతుసంఘం కురుగోడు తాలూకాసమితి నేతృత్వంలో వందలాది మంది రైతులు కురుగోడు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రైతులు చేపట్టిన ధర్నా ప్రదర్శన 10వ రోజుకు చేరుకుంది. శనివారంనాడు భజన చేయడం ద్వారా తమ నిరసన ప్రదర్శన కొనసాగించారు. మల్లప్పనకెరె భూమిని రెవెన్యూ భూమిగా సవరణ చేయాలని డిమాండ్ చేసిన వారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రాంత రైతుసంఘం బళ్లారి జిల్లాధ్యక్షుడు వి.ఎస్.శివశంకర్ హెచ్చరించారు.

# మహిళల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఐఎంఎస్ఎస్ వినతి

## - జిల్లా మంత్రి బి.నాగేంద్రకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత

**బళ్లారి, డిసెంబర్02, ప్రభాతవార్త;**
మహిళల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ జిల్లా మంత్రి బి.నాగేంద్రకు అఖిలభారత మహిళా సాంస్కృతిక సమాఖ్య(ఏఐఎంఎస్ఎస్) విజ్ఞప్తి చేశారు. జిల్లా ఇన్‌చార్జిమ ంత్రి బి.నాగేంద్రను కలిసి మహిళలు, యువతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బళ్లారి జిల్లాలో మహిళల సమస్యల గురించిచర్చించి వినతి పత్రం అందజేశారు. విద్యార్థినులకు అపౌష్టికత నియంత్రణకు కాలేజీ స్థాయి వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాలని, యువతులకు జూడో, కరాటేలాంటి ఆత్మరక్షణ కోర్సులను కళాశాలల్లో తప్పనిసరి చేయాలని, బళ్లారిలో మహిళల డిగ్రీ కళాశాల స్థాపనకు నూతన భవనం నిర్మించాలని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి కాలేజీలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు ఉండే గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బళ్లారి ప్రాంతంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టి చర్యలు తీసుకోవాలని, అలాగే పారిశుద్ధ్య కార్మికుల్ని రెగ్యులర్ చేయాలని, గెస్ట్ లెక్చరర్లను సైతం రెగ్యులర్ చేయాలని డిమాండ్‌లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంలో ఏఐఎంఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.ఎన్.మంజుల, జిల్లా అధ్యక్షురాలు కె.ఎం.ఈశ్వరి, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, పద్మ, గిరిజ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి ఆలయానికి రూ.2 లక్షల విరాళం



విరాళం అందచేస్తున్న నవీన్‌నిశ్చల్

**హిందూపురం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
హిందూపురం పట్టణంలో నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి ఆలయానికి శనివారం ఏపి ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్ 2 లక్షల రూపాయలను విరాళంగా కమిటీ సభ్యులకు అందచేశారు. నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి ఆలయానికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు నవీన్‌నిశ్చల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ విరాళాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నవీన్‌నిశ్చల్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామకృష్ణప్ప, మూర్తి, సాయి, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ

## - రూ.10వేలు అందజేసిన సర్పంచ్ మీనుగ లలిత

**ఉరవకొండ, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందిస్తున్న సర్పంచ్ మీనుగ లలిత

పట్టణంలోని 11వ వార్డులో నివాసవుంటున్న గుండెపోటుతో ఈనెల 1వ తేదీన మృతి చెందిన ముల్లా షాను కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం 10వేల రూపాయలను సర్పంచ్ మీనుగ లలిత శనివారం సచివాలయ సిబ్బందితో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి నామిని తాజుద్దీన్‌కు అందజేశారు. మిగిలిన మొత్తం నిబంధనలకు అనుగుణంగా నామిని బ్యాంకు ఖాతాలో త్వరలోనే జమ అవుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం-2 వెల్ఫేర్ అసిస్టెంట్ రేఖ, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, వలంటీర్ భువనేశ్వరి పాల్గొన్నారు.

# అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

**లేపాక్షి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



అయ్యప్పస్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని అయ్యప్పస్వామి సన్నిధానంలో శనివారం దాతల సహాకారంతో నిత్యాన్నదాన పథకం ప్రారంభమైంది. గత పది సంవత్సరాల నుండి లేపాక్షిలో అయ్యప్పస్వామి మాలదారులకు నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. ఈ ఏడాది 16 మంది సభ్యులు కమిటీగా ఏర్పడి అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందచేశారు. దీంతో శనివారం మధ్యాహ్నం అయ్యప్ప మాలదారులకు నిత్యాన్నదాన పథకం ప్రారంభమైంది. లేపాక్షికి చెందిన శ్యాంప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, బాలాజీగౌడ్, రామాంజి నేయులు, హనుమంతరెడ్డి, రవి, అంజి, మారుతి, నౌషాద్, సుమంత్‌రెడ్డి, కృష్ణ, సుధాకర్, డిష్ మంజు, ఆటో రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

# కరియన్న భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చిన్నప్పయ్య



భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న రొద్దం నరసింహులు ఇ.చిన్నప్పయ్య

**రొద్దం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
రొద్దం మండలం దొడగట్ట పంచాయితీ దొడగట్ట గ్రామంలో ఎస్సీ కాలనీలో టిడిపి యువ నాయకుడు, మాజీ సర్పంచు అన్న కుమారుడు కరిన్న గారి బాలకృష్ణ అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం, నరసింహులు ఈసి, చిన్నప్పయ్య, పూలమాల వేసి పరామర్శించడం జరిగింది. కెసి రామచంద్ర, హైటెక్ రామకృష్ణ, ఇ.చంద్ర, శంకర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.